## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 56 గురువారం, మే 30, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## మద్యం కేసులో కవిత పాత్రపై ఈడీ ఛార్జిషీట్

### పరిగణనలోకి తీసుకున్న కోర్టు

ఢిల్లీ మద్యం కేసులో కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ మే 10న దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మద్యం కేసులో కవితతో పాటు నలుగురి పాత్రపై ఈ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. జూన్ 3న ఈ ఛార్జిషీట్‌పై కోర్టు విచారణ జరపనుంది. ఆ రోజున ఈ ఛార్జిషీట్ నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో కవితను జూన్ 3న ఈడీ అధికారులు కోర్టు ఎదుట హాజరుపరచనున్నారు. గోవా ఎన్నికల సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ప్రచారం చేసిన దామోదర శర్మ, ప్రిన్స్ కుమార్, చన్ ప్రీత్ సింగ్, అరవింద్ సింగ్‌లను చార్జిషీట్‌లో ప్రస్తావించారు. ఈ అనుబంధ ఛార్జిషీట్‌లో అన్ని వివరాలు వెల్లడించారు. మద్యం పాలసీ కేసులో డబ్బు గోవాకు ఎలా చేరిందో ఇందులో ఈడీ పేర్కొంది.

# రాష్ట్ర గేయం.. 2.30 నిమిషాలు!

### కుదించిన జయజయహే గేయాన్ని ఖరారు చేసిన సర్కారు

### అమరవీరులు, ఉద్యమకారులకు అండగా ఉంటామని వెల్లడి



హైదరాబాద్: రెండున్నర నిమిషాల నిడివికి కుదించిన 'జయజయహే తెలంగాణ' గీతాన్ని తెలంగాణ రాష్ట్ర అధికారిక గేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. 'జయజయహే తెలంగాణ' గేయం ఒరిజినల్ వెర్షన్‌లోని ఒకట్రెండు పదాలను తొలగించి.. స్వల్ప మార్పులు, చేర్పులు చేసి పదమూడున్నర నిమిషాల పూర్తి నిడివితో మరో వెర్షన్‌ను ఖరారు చేసింది. గేయ రచయిత అందెశ్రీ మార్గదర్శకత్వంలో, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సంగీతాన్ని అందించగా.. ప్రముఖ గాయ నీ గాయకులతో రికార్డు చేసిన రెండు వెర్షన్ల రాష్ట్ర గేయాన్ని సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఎంఎం కీరవాణి సంగీత దర్శకత్వంలో గాయనీగాయ కులు ఈ రెండు వెర్షన్ల గేయాన్ని లైవ్‌గా పాడి వినిపించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రజలను ఉర్రూతలూగించిన జయజయహే తెలంగాణ గేయాన్ని సరికొత్త స్వరాలు, సంగీత బాణీలతో అద్భుతంగా తీర్చిదిద్దారని, మరోసారి ప్రజలను ఉర్రూతలూగించడం ఖాయమని ఆ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై చర్చించారు. ఇందులో మంత్రి జూపల్లి కృష్ణారావు, టీజేఎస్ అధినేత కోదండరాం, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, తెలంగాణ జేఏసీ చైర్మన్ కె.రఘు, తెలంగాణ అధికారిక చిహ్నం రూపొందిస్తున్న చిత్రకారుడు రుద్ర రాజేశం, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**అధికారిక చిహ్నంలో మార్పులపైనా..**

తెలంగాణ తొలిదశ ఉద్యమం, అశోక చక్రం, వ్యవ సాయం, రాజ్యాంగాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఈ భేటీలో సూచించారు. చిత్రకారుడు రుద్ర రాజేశం రూపొందించిన పలు నమూనా చిహ్నాలను పరిశీలించి వాటిలో ఒకదానిని ఎంపిక చేశారని.. అందులో కొన్ని మార్పులను సూచించారని తెలిసింది. అయితే ఇదే అధికారిక చిహ్నమంటూ.. మూడు నమూనా చిహ్నాలు బుధవారం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటిలో దేనిని కూడా ఎంపిక చేయలేదని సీఎంఓ వర్గాలు తెలిపాయి. తెలంగాణ రాష్ట్ర గేయం, తెలంగాణ అధికారిక చిహ్నాన్ని జూన్ 2న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే బహిరంగ సభలో ఆవిష్కరించనున్నారు.

**అమరవీరులు, ఉద్యమకారులకు అండ**

గత బీఆర్ఎస్ సర్కారు తెలంగాణ అమరవీరులు, ఉద్యమకారులను తీవ్ర నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి సమావేశంలో పేర్కొన్నారు. అమరవీ రుల కుటుంబాలు, ఉద్యమకారులకు తమ ప్రభు త్వం అండగా ఉంటుందన్నారు. వారి విషయంలో స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని చెప్పా రు.



## ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్.. నిందితుడు అరెస్ట్

హైదరాబాద్: ప్రజా భవన్ బాంబ్ బెదిరింపు కేసులో హైదరాబాద్ పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటలోనే నిందితుడిని అరెస్ట్ చేసి హైదరాబాద్ తీసుకొచ్చారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు. నిందితుడిని గుంటూరుకు చెందిన రామకృష్ణగా గుర్తించారు. కాగా మంగళవారం ఉదయం ప్రజాభవన్‌లో, నాంపల్లి కోర్టులో బాంబ్ పెట్టినట్లు కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసిన రామకృష్ణ.. అధికారును కంగారు పెట్టించాడు. అయితే రామకృష్ణ భార్యతో గొడవ పడి మద్యనికి బానిసగా మారినట్లు పోలీసుల విచారణలో తేలింది. భార్య దూరం అవ్వడంతో ఆమె లేదని బాధలో ఫోన్ చేసినట్లు పోలీసులు తేల్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కుటుంబం నివాసం ఉంటున్న ప్రజా భవన్ లో బాంబు ఉన్నట్లు అజ్ఞాత వ్యక్తి 100కు డయల్ చేసి చెప్పడంతో రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్రమత్తమయింది. ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ పోలీస్ అధికారులను రంగంలోకి దింపింది. హుటాహుటిన బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్ కు చేరుకొని అడుగడుగున తనిఖీలు చేపట్టారు. విషయం తెలుసుకున్న పంజాగుట్ట ఏసిపి మనోహర్ కుమార్ సంఘటన స్థలానికి తన సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రజాభవన్ ఎంట్రన్స్ నుంచి నివాసం లోపల ఉన్న అన్ని గదులను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్, విజిటర్ హాల్స్, ఉప ముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా డాగ్ స్క్వాడ్ బృందం పోలీసులు తనిఖీలు చేశారు. అదేవిధంగా భట్టి విక్రమార్క కాన్వాయ్, కుటుంబ సభ్యులు వాడుతున్న వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత ప్రజాభవన్ లో ఉన్న అమ్మవారి ఆలయం లో తనిఖీలు చేశారు. ప్రజాభవన్ పరిసర ప్రాంతాల్లో దాదాపు మూడు గంటలపాటు తనిఖీలు సాగాయి.



## మళ్లీ అధికారంలోకి వస్తున్నాం.. అందులో ఎలాంటి అనుమానం లేదు: సజ్జల

### జూన్ 9న సీఎంగా మరోసారి వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని పునరుద్ఘాటన

### కౌంటింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ సీపీ ఏజెంట్లకు దిశానిర్దేశం

ఆంధ్రప్రదేశ్ లో మరోసారి అధికారంలోకి రాబోతున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్ సీపీ) ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కౌంటింగ్ ఏజెంట్ల వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. పార్టీ అధికారంలోకి వచ్చే విషయంలో ఎలాంటి అనుమానం లేదన్నారు. జూన్ 9న సీఎంగా మళ్లీ వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం చేస్తారని పునరుద్ఘాటించారు. వారం రోజుల తర్వాత రాష్ట్రానికి టీడీపీ పీడ విరగడవుతుందని వ్యాఖ్యానించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు తమకే పడ్డాయని టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నా తాము మాత్రం ఫలితాల ముందు తాత్కాలిక ఆనందాల జోలికి వెళ్లడం లేదని చెప్పారు. అయితే కౌంటింగ్ రోజు పార్టీ ఏజెంట్లంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కౌంటింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని కోరారు. ప్రత్యర్థి పార్టీల ఏజెంట్ల ఆటలు సాగనివ్వరాదని పేర్కొన్నారు.

# అప్రమత్తంగా ఉండండి!

### ఈసీ నిబంధనల ప్రకారం కౌంటింగ్ జరగాలి: బాబు

### ముందే పరిశీలించి తేడా వస్తే ఫిర్యాదు చేయండి

### పోస్టల్ బ్యాలెట్‌పై వైసీపీ రాద్ధాంతం చేస్తోంది

### వీలైనన్ని లెక్కించకుండా పక్కన పెట్టించే కుట్ర

### పార్టీ అభ్యర్థులకు టీడీపీ అధినేత ఆదేశం

### కౌంటింగ్‌కు సన్నద్ధతపై టెలికాన్ఫరెన్స్



అమరావతి, మే 29 : "కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శక సూత్రాల ప్రకారం ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు జరగాలి. అంతా సవ్యంగా ఉందో లేదో ముందే చూసుకోవాలి. ఏ చిన్న తేడా వచ్చినా వెంటనే ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి" అని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు తమ పార్టీ అభ్యర్థులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైసీపీ చేస్తున్న రాద్ధాంతంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ఓట్లలో వీలైనన్ని పక్కన పెట్టించాలని ఆ పార్టీ చేస్తున్న యత్నాలను తిప్పి కొట్టాలని చంద్రబాబు సూచించారు. సతీసమేతంగా యూరప్ పర్యటనకు వెళ్లిన ఆయన... బుధవారం ఉదయం హైదరాబాద్ చేరుకున్నారు. ఆయనకు శంషాబాద్ విమానాశ్రయంలో ఉభయ రాష్ట్రాల టీడీపీ నేతలు ఘన స్వాగ తం పలికారు. జూబ్లీహిల్స్ నివాసానికి వచ్చిన వెంటనే ఆయన పార్టీ ముఖ్య నేతలతో సుమారు గంటపాటు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ రోజు వైసీపీ నేతలు లెక్కింపు కేంద్రాల్లో హింసకు పాల్పడే సూచనలు కనిపిస్తున్నాయని టీడీపీ నాయకులు కొందరు అనుమానం వ్యక్తం చేశారు. దీనిని తేలిగ్గా తీసుకోవద్దని, పూర్తి బందోబస్తు కోరుతూ వెంటనే డీజీపీకి, ఈసీకి లేఖలు రాయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.



# కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ కాలేదు!

### పొత్తుపై అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్య

కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ పొత్తు శాశ్వతం కాదని... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు మాత్రమే తాము ఒక్కటయ్యామన్నారు. బుధవారం 'ఇండియా టుడే' రాజ్ దీప్ సర్దేశాయ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ జరగలేదు. ప్రస్తుతానికి బీజేపీని ఓడించడమే మా లక్ష్యం. ప్రస్తుతం నియంతృత్వం, గూండాగిరిని అంతం చేయడమే మా పాలన లక్ష్యం' అన్నారు. ఢిల్లీలో 7 లోక్ సభ స్థానాల్లోనే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. పంజాబ్‌లో మాత్రం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగాయని గుర్తు చేశారు. పంజాబ్‌లో బీజేపీకి ఎలాగూ మనుగడ లేదన్నారు. మద్యం పాలసీ కేసులోని మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తి లేదని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటోందన్నారు. బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు.



## అగ్రోస్ రైతు సేవ కేంద్ర సంఘ కమిటీ ఉపాధ్యక్షునిగా శనిగరం కొమురయ్య

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 29బీ , కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వాహకులు సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఆగ్రోస్ రైతు సేవ కేంద్ర సంఘ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘం అధ్యక్షులుగా బుర్ర మల్లికార్జున్, ఉపాధ్యక్షులుగా శనిగరం కొమురయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ... ఆగ్రోస్ సేవా కేంద్రం నుండి రైతులకు తక్కువ ధరకే విత్తనాలను సరఫరా చేయడం ద్వారా రైతులకు తక్కువ ధరకు కొన్న విత్తనాలను పంటగా వేయడం ద్వారా అధిక దిగుబడిని పొందుతారని, అలాగే నకిలీ విత్తనాల కల్తీ ని అరికట్టవచ్చని వారు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇంకా వారికి సబ్సిడీ ద్వారా యూరియా, విత్తనాలతో పాటు, వ్యవసాయ పనిముట్లనుఅందించినట్లయితే రైతులకు అనేక లాభాలు కలుగుతాయని తెలిపారు. ఇకమీదట రైతులకు అన్ని రకాల పంటలు వేయడానికి వేరుశనగ, వడ్లు, పత్తి, మిర్చి, కందులు, పెసర్లు మొదలగు విత్తనాలను ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నుండి పొందవచ్చునని తెలిపారు. ఈ సంఘం కార్యదర్శిగా మధుకర్ రెడ్డి చెల్ పూర్ నుండి, కోశాధికారిగా ప్రణయ్ బేతిగల్ నుండి. కార్యవర్గ సభ్యులుగా కృష్ణమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ రైతులకు అందుబాటులో నుండి వారి అవసరాలను గుర్తించి తగిన సేవ చేస్తామని, అలాగే జిల్లాలోని అన్ని ఆగ్రోస్ రైతు సేవా కేంద్ర నిర్వాహకులను కలుపుకొని పోయి సేవలను కొనసాగిస్తామని తెలిపారు.



## కార్యకర్తలకు అండగా భారత రాష్ట్ర సమితి పార్టీ

జన సముద్రం న్యూస్ హుస్నాబాద్ మే 29: బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితేల సతీష్ కుమార్ గారుఅన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గం సై దా పూర్ మండలము వెన్న ము పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పిన్ రెడ్డి రాంరెడ్డి గారు ప్రమాదవశాత్తూ మరణించగా భారత రాష్ట్ర సమితి పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల విలువైన చెక్కును నామినీ గా ఉన్న ఆయన భార్య పద్మ గారికి వారి కుటుంబసభ్యుల సమక్షంలో మాజీ %మీూా% సతీష్ కుమార్ గారు అందజేశారు.. ఈ కార్యక్రమం లోరాష్ట్ర ఎంపీపీ ల ఫోరం అధ్యక్షులు సారాబుడ్ల ప్రభాకర్ రెడ్డి మండల బా రాస పార్టి అధ్యక్షులు సోమ రపు రాజయ్య పాక్స్ అధ్యక్షులు బిల్ల వెంకట్ రెడ్డి బా రాస మండల ప్రధాన కార్యదర్శి చెల్మల రాజేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ కయి త రాములు పోతరాజు సంపత్ పాల్గొన్నారు..



## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ 29:బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయపాల్ రెడ్డి గారు ప్రమాదవశాత్తూ మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా ద్వారా మంజూరైన 2లక్షల విలువైన చెక్కును నామినీ గా ఉన్న ఆయన భార్య లక్ష్మి గారికి,హుస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలం వెన్నంపెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాంరెడ్డి గారు ప్రమాదవశాత్తూ మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2లక్షల విలువైన చెక్కును నామినీ గా ఉన్న ఆయన భార్య పద్మ గారికి వారి కుటుంబసభ్యుల సమక్షంలో మాజీ ఎంఎల్ఏ సతీష్ కుమార్ గారు అందజేశారు..జడ్పీ చేర్మెన్ సుదీర్ కుమార్,ఎంపీపీ స్వప్న ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్,వైస్ ఎంపీపీ మహేందర్, ఎల్కతుర్తి మాజీ సర్పంచ్,సోసైటీ చేర్మెన్ తదితరులు పాల్గొన్నారు.



## రంగాపూర్ లో బీరన్న గుడి ముస్తాబు కై ఏర్పాట్లు

జన సముద్రం, న్యూస్ హుజురాబాద్ మే 29: హుజురాబాద్ మండలంలోని రంగాపూర్ గ్రామంలో యాదవ కులస్తులు సమావేశమై బీరన్న ఉత్సవాల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా యాదవ కుల పెద్దలు మాట్లాడుతూ.. బీరన్న గుడి రంగులతో ముస్తాబు చేయుట కొరకు తీర్మానించారు. జాతర విషయమై చర్చించారు. ఏర్పాట్లపై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులు

**ఫెర్టిలైజర్ షాప్ ఓనర్లు తప్పుడు లెక్కల రికార్డులు దాచి పెట్టినందుకు ఆగ్రహం వ్యక్తం చేసిన వ్యవసాయ శాఖ అధికారి.**

**రైతులకు సీజనల్ విత్తనాల గురించి అవగాహన కల్పించాలి.**

జనసముద్రం న్యూస్ మే 29 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు పలు విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు చేశారు.వానకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం 10 గంటలకు బయ్యారం మండలంలో బయ్యారం మరియు కొత్తపేట గ్రామాల్లో డివిజనల్ ఏ డి ఏ మహబూబాబాద్ ముప్పిడి శ్రీ లక్ష్మీ నారాయణ, ఆకస్మికంగా విత్తన షాపులను తనిఖీలు చేశారు. ఈ తనిఖీలో భాగంగా ధరల పట్టిక ,స్టాక్ బోర్డ్ ,స్టాగ్ రిజిస్టర్ క్యాష్ బిల్ మరియు ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ అన్నిటిని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం బయ్యారం, మదిన ట్రేడర్స్ మరియు బిస్మిల్లా ట్రేడర్స్ షాపులలో వెరిఫై చేశారు. అనంతరం, షాపులలో రైతు వారి వివరాల రిజిస్టర్ మైంటైన్ చేయనందున షాపు యజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ కమిషనర్ కొత్తగా రైతు వారి వివరాల రిజిస్టర్ ప్రవేశపెట్టడం జరిగినది, అందువలన విత్తన షాప్ యజమాలు ఏడీఏ రెండు రోజులే సమయం ఇచ్చినందువల్ల రాబోయే రెండో రోజుల్లో రిజిస్టర్ తెచ్చుకొని పకడ్బందీగా రోజువారి విధిగా మెయింటైన్



చేయాలని చెప్పడం జరిగింది. ఈ తనిఖీల్లో ఏడీఏ,వెంట బయ్యారం మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజీ పాల్గొన్నారు

## అక్రమంగా ఊర చెరువు ప్రభుత్వ భూముల కబ్జా

జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ మే29:హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల శివార్ లో సర్వేనెంబర్ 774 ప్రభుత్వ భూమి ఊర చెరువు సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయించి ప్రభుత్వ భూమిని కాపాడుటకు ఇట్టి భూమి కబ్జా అక్రమ దారులు అయినా సూరవరం శృతి రెడ్డి బుచ్చిరెడ్డి సూరవరం తిరుపతిరెడ్డి అక్రమణ దారులకు వెంటనే నోటీసులు ఇచ్చి సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడగలరని కోరుతున్నాము. ఎల్కతుర్తి ప్రభుత్వ భూమి ఊర చెరువు హద్దుల ప్రకారం గతంలో కందకములు తవ్వినారు ఉపాధి హామీ వందరోజుల పని కూలీలతో రెండు లక్షల యాభై వేలు ఖర్చు చేసి చేయించి పనులు కనబడకుండా చదును చేసి సాగు చేసుకుంటూ వీరి సొంత భూమి అని ఇతరులకు కౌలుకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారు కాబట్టి ఇట్టి విషయం యొక్క పంచనామ జరిపి నష్టం చేసిన దానిని రెవెన్యూ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోగలరు అలాగే చెరువులో పట్టా పొంది ఆక్రమించిన పట్టాను రద్దు పరుచుటకు చర్యలు తీసుకోగలరు,774 సర్వే విస్తీర్ణం చిత్రపటం ప్రకారం కట్ట కింద భూమి మొత్తం సర్వే సమగ్రంగా చేయించి రెవిన్యూ ఇన్స్పెక్టర్ మోకా పైకి వచ్చి ఎంక్వైరీ చేసి రిపోర్ట్ పూర్తి చేయించగలరు. శనిగరపు వెంకటేష్ సర్వ సంఘాల సమైక్య కేంద్రం సాహు మార్ఫు పూలే అంబేడ్కర్ గార్ల తెలంగాణ రాష్ట్ర అఖిల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అసంఘటిత కార్మిక సమైక్య.రేణిగుంట్ల సాంబయ్య భవన నిర్మాణ సంక్షేమ మండల అధ్యక్షుడు, అంబాల సంతోష్ వికలాంగుల సంక్షేమ మండల కన్వీనర్, ఆరేపల్లి స్వరూప మహిళా సంక్షేమ మండల కన్వీనర్, గొర్రె ఎర్రయ్య కళాకారుల ఐక్యవేదిక మండల కన్వీనర్, ఎస్డి పాజల్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక, మాటూరు నరేష్ ఆదర్శ కులాంతర వివాహ ఐక్యవేదిక మండల కన్వీనర్, చిట్యాల శ్రీనివాస్, బొజ్జ శ్రీనివాస్, గడిపి నాగరాజు, లోకి రమేష్, రేణిగుంట్ల పుష్ప, ఎర్ర మంజుల, మాటూరి ప్రమీల, బొంకూరు వాణిశ్రీ, అంబాల వసంత, పంగ సౌందర్య, అంబాల శ్రీలేఖ, శనిరపు అనూష, అడ్డూరి పద్మ తదితరులు.






## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 29 తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత ముందుగా టి పి టి ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తున్న ఫెడరేషన్ దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే 1944 లో స్థాపించబడి ఎలిమెంటరీ టీచర్స్ ఫెడరేషన్ గా తర్వాత ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ గా మార్పు చెంది, 1983 ప్రాంతంలో తెలంగాణకు విస్తరించిందని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఏర్పడి నేటికి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా టి పి టి ఎఫ్ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సహకారంతో పాఠశాల అభివృద్ధి పనులు జూన్ 7వ తేదీ నాటికి సక్రమంగా పూర్తి చేసే విధంగా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు కానీ ఆ పనులకు సంబంధించిన డబ్బులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు చెల్లింపు విషయంలో స్పష్టత ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికే 25% డబ్బులు పాఠశాల ఖాతాలో జమైనప్పటికీ వాటిని డ్రా చేసే విషయంలో ఎలాంటి అధికారిక ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ప్రధానోపాధ్యాయులు నిధులు డ్రా చేసి ఏఏపీ కమిటీ కి ఇవ్వడానికి సరైన నిర్ణయం తీసుకోలేకపోతున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు డబ్బులు అందక పోవడం చేత వారు పనులు



త్వరితగతిన పూర్తి చేయలేకపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా 25% నిధులు డ్రా చేసుకోవడానికి అధికారులు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు బలాష్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, మహబూబాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనము విద్యాసాగర్, సామ సత్యం, బి అంజయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఏ గోవర్ధన్, కొత్త వెంకటేశ్వర్లు, జి ఉప్పలయ్య కోడెం శ్రీనివాస్, కే వెంకటేశ్వర్లు, బి మోహన్, పి రమేష్, జి బాలచందర్, రఫీక్,బి శంకర్, బి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు







## ఎన్కౌంటర్ లన్ని ప్రభుత్వ హత్యలే

జన సముద్రం న్యూస్ మే 29 మహబూబాద్ జిల్లా గార్ల మండల కార్యదర్శి సక్రు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఆ రక్త తర్పణంచేసిన కాచన పల్లి అమరవీరుల ఆశయాలను స్మరించుకుందాం అంటూరాజ్యం బూటకపు ఎన్కౌంటర్లు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాన్ని అణిచివేయడం కోసం తీరమైన ప్రయత్నం చేస్తుఅందులో భాగంగానే బూటకపు ఎన్కౌంటర్ లు చేయిస్తుందని న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు అన్నారు ఈరోజు కాచినపల్లి అమరవీరులను స్మరిస్తూ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ.కాచన పల్లి ఎన్కౌంటర్ జరిగి 34 ఏళ్ళు అవుతున్న ఇప్పటికీ తమ త్యాగాలు మరువలేమన్నారు. త్యాగానికి కొలమానం బలిదానం మాత్రమేనని ఆ కోవలోకి కాచన పల్లి అమరవీరులు గొందిగూడెం అమరవీరులు ముష్కి. లడాయి గడ్డ రోళ్లగడ్డ అనేకమంది అమరవీరులు వస్తారని వారన్నారు .ఇటువంటి త్యాగాలతో దేశ విముక్తికి వారు కోరుతున్నారని ఈ విముక్తి కోసం జరిగే పోరులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విప్లవోద్యమంలో అమరులైన కాచన పల్లి అమరవీలకు జోహార్లు అర్పించారు ఈ సభలో మండల నాయకులు మట్టపల్లి .వీరభద్రం ఎం మానియా .సిద్ధబోయిన .మంగయ్య ప్రసాద్ .శ్రీను .అన్వర్ తదితరులు పాల్గొన్నారు.




## 10 ఏళ్ల ప్రజా సేవలకు గుర్తింపు

### సేవారత్న జాతీయ అవార్డు 2024

### సెలక్షన్ లెటర్ అందుకున్న కూరేళ్ళ కృష్ణచారి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:29 చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన కూరేళ్ళ కృష్ణచారి గత 10 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్, స్వర్ణ కారుల ,బీసీ సంఘం లో అనేక రకాల పదవులు చేస్తూ ప్రజలకు సేవ చేస్తూ నిత్యం సమాజ సేవ చేసినందుకుగాను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ మరియు నల్లగొండ జిల్లా సెలెక్టెడ్ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అవార్డును ఎన్నిక చేశారు. ఎన్నిక చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును హైదరాబాద్లోనీ బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా సేవారత్న జాతీయ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని కూరేళ్ళ కృష్ణచారి తెలిపారు.

## తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు బి ఆర్ ఎస్ కూ లేదు... కమ్మగాని కృష్ణమూర్తి తెలంగాణ ఉద్యమ నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 29 తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే నైతిక హక్కు బి ఆర్ ఎస్ కూ లేదు... కమ్మగాని కృష్ణమూర్తి తెలంగాణ ఉద్యమ నాయకులు మాట్లాడుతూకేటీఆర్ మీరు ఆత్మగౌరవం గురించి మాట్లాడే ముందు ఆత్మవిమర్శ చేసుకోండి. .. అమరవీరుల స్మారక స్థూపం యాదాద్రి కాళేశ్వరం కాంట్రాక్టర్ మేఘాకృష్ణారెడ్డిది ఆంధ్ర కాద చేనేత పరిశ్రమ బ్రాండ్ అంబాసిడర్ సమంత మంచు లక్ష్మి లది ఆంధ్ర కాద ఈలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవాన్ని ఆంధ్ర వాళ్లకూ డిల్లి వాళ్లకూ తాకట్టు పెట్టిన చరిత్ర మీది మీరు ఆత్మగౌరవం గురించి మాట్లాతే దయ్యాలు వేదాలు వల్లించినట్లు వుంది.





## చాకరిమెట్ల ఆంజనేయ స్వామి దర్శించుకున్న నీలం మధు

జన సముద్రం న్యూస్ : మే 29 పటాన్చెరు నర్సాపూర్ నియోజకవర్గంలో ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి వారిని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గార్లతో కలిసి దర్శించుకున్నారు. శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆదేశానుసారం ఆలయంలో నిర్వహించిన మహారుద్రం, సహస్ర శ్రీ సూక్తం, సహస్ర మన్యు సూక్తం,పురుష సూక్తం, లక్ష తమలార్చన, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈప్రత్యేక పూజలలో నీలం మధు పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొన్నారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, కమల పుల్ సింగ్,మండల అధ్యక్షులు మల్లేష్,సుదర్శన్ గౌడ్,మాజీ ఎంపీపీ లాలిత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

## బీజేపీ జిల్లా రజక సెల్ కన్వీనర్ గా బాలకిషన్



యాదాద్రి భువనగిరి జిల్లా మే.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన కొత్తపల్లి బాలకిషన్ ను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా రజక సెల్ కన్వీనర్ గా నియమిస్తూ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దుర్గా పతి లక్ష్మీనారాయణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు.తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం బాస్కర్,పొత్తంశెట్టి రవీందర్,గూడూరు నారాయణరెడ్డి,బూర నర్సయ్య గౌడ్,పివి శ్యాంసుందర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న పరిస్కరిస్తా: ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జన సముద్రం న్యూస్ ఖానాపూర్ మే 29. జన్నారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ గ్రామాలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు జన్నారం మండల్ లోని కవ్వాల్ హాస్టల్ తండా రూట్ నాయక్ తండ ఆయా గ్రామాల్లో సమావేశాలు జరిపారు ఆయా సమావేశాల్లో కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు ముజ్జు అలీ ఖాన్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి ముత్యం రాజన్న రియాజ్ దుమ్మల రమేష్ ఇందయ్యా తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారిఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలు,( సబ్ సెంటర్లు) సందర్శించిన. డాక్టర్ కళావతి బాయి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 29 డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ములకలపల్లి, మన్నెగూడెం మరియు కురవిర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఉప్పరపల్లి ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలు,( సబ్ సెంటర్లు) సందర్శించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలోపు నమోదు చేయాలని, సాధారణ ప్రసవాలను,ప్రోత్సహించాలని, మొదటి రెండు చెకప్ లు వైద్యాధికారితో పరీక్షలు చేయించాలని, మూడు నాలుగు చెకప్ లు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న గైనకాలజీ డాక్టర్ చే పరీక్షలు చేయించుకోవాలని,గవర్నమెంట్ హాస్పిటల్ లో లభించే సేవల పైన ప్రజల లో అవగాహన కల్పించాలని, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నీ మన జిల్లాను ముందు వరుసలో ఉంచేలాగా కృషి చేయాలని, రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ముఖ్యంగా మలేరియా చికెన్ గునియా, ఫైలేరియా,డెంగు జ్వరాలు మరియు కలుషిత నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు అతిసారం, కలరా, రక్త విరేచనాలు టైఫాయిడ్ మొదలగు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ వేయించాలని, కోరడం జరిగింది. అదేవిధంగా సబ్ సెంటర్లో ఉన్న రికార్డులను పరిశీలించడం జరిగింది. ఎక్స్పెక్టెడ్ డేటాఫ్ డెలివరీ క్యాలెండర్లను మెయింటైన్ చేయాలని, ఐఇసి మెటీరియల్ సబ్ సెంటర్లో అవగాహన కల్పించే విధంగా పోస్టర్స్



అంటించాలని, ఆదేశించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఫార్మసిస్టులు టాబ్లెట్స్ డబ్బాలకు లేబులింగ్ చేయాలని, వైద్య సిబ్బంది అందరూ కూడా సమయపాలన పాటించాలని, ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, వైద్యాధికారి డాక్టర్ కవిత, డాక్టర్ దుర్గాభవాని, ఎం ఎల్ హెచ్ పీ లు రచన, ఆరోగ్య కార్యకర్త, రచన, రాఘవమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర సమరయోధుడికి ఘన నివాళులు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలో స్వతంత్ర సమరయోధులు ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసుభా నాగేందర్ రావు 15వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.20 సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించి ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ గౌడ్,రమేష్,తాజా మాజీ సర్పంచ్ చేగూరి బిక్షపతి పాల్గొన్నారు.



## మహిళా శక్తి కుట్టు కేంద్రాలను సందర్శించిన డిఆర్డిఓ కృష్ణన్

యాదాద్రి భువనగిరి జిల్లా మే.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని జియపల్లి,కొండమడుగు గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ లో భాగంగా మహిళా శక్తి కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేశారు.కుట్టు కేంద్రాలను డిఆర్డిఓ కృష్ణన్ సందర్శించి మహిళలకు పలు సూచనలు చేశారు.ఆయన వెంట ఏపీఎం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సొంత గూడు సిపిఐ లోకా లేక యంసిపిఐ లోకా జోరుగా సాగుతున్న చర్చ

### విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు 'లంకదాసరి కళ్యాణ్' ఏ పార్టీ లో చేరనున్నారు



(జనసముద్రం న్యూస్ సైదాపూర్ మండలం)మలిధశ తెలంగాణ ఉద్యమంలో హుజురాబాద్ కేంద్రంగా ఉద్య మించిన నాయకులు ఉన్నత విద్యావంతుడు మాజీ ఎఐ ఎస్ ఎఫ్ ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు లంకదాసరి కళ్యాణ్ విద్యార్థి నిరుద్యోగులకు సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించి ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా సైకిల్ యాత్ర ద్వారా జీపు జాతా ద్వారా ప్రజలను చైతన్య పరిచి ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని జిల్లా లో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాల కళాశాలు హస్టల్లు తిరిగి వాటి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించబడె దశగా ఉద్యమాలు చేపట్టి విద్య హక్కు చట్టాన్న రక్షించుకోవాలని అలాగే దేశంలో రాష్ట్రంలో నేలకోన్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని అనేక నిరసన దర్న రాస్తారోకోలు చేసి ప్రజల మన్ననలు పొంది తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం విశేషం అలాంటి ప్రజానాయకులు ఏ పార్టీలో చేరుతారన్నది తేలియాల్సి ఉంది ఏదెమైన ఏ పార్టీలో చేరినా ప్రజాసమస్యలపై తన ఉద్యపందాను కోనసాగించి రాజీలేని ప్రజాపోరాటాలు నిర్వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు




## తెలంగాణ సాంఘిక సంక్షేమ కళాశాల అడ్మిషన్ కొరకు దరఖాస్తులు చేసుకోగలరు ప్రిన్సిపాల్ సంధ్యారాణి

ఎల్కతుర్తి మే 29 జన సముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలికల), ఎల్కతుర్తి యందు 2024-25 విద్య సంవత్సరానికి గాను పదకొండవ తరగతి లో ప్రవేశం కొరకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు శ్రీమతి కె.సంధ్య రాణి తెలిపారు.ఈ ప్రవేశ అనగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బీపీసీ కొరకు ఈ నెల 31 తేదీ వరకు రూ.100 రుసుము చెల్లించి త్స్వరేయ్స్ వెబ్సైటు నందు దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. 2023-24 వ సంవత్సరం లో 10వ తరగతి ఉతీర్ణులైన విద్యార్థులు అర్హులు . కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం అన్నారు.



## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని డీఈకి వినతి

యాదాద్రి భువనగిరి జిల్లా మే.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం అనాజిపురం గ్రామంలో తలెత్తుతున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎదునూరి మల్లేశం డిఈ మల్లికార్జున్ కు వినతి పత్రం అందజేశారు.గ్రామంలో తలుతున్న విద్యుత్ సమస్యలతో ప్రజలు రైతులు వృత్తిదారులు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వెంటనే విద్యుత్ సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దయ్యాల నరసింహ, వెంకటేష్ పాల్గొన్నారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించిన.... జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 29 బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహాబాబాబాద్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలైన వీరారం తండా, గుండ్లబండా తండా, శ్రీరామ్ తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు.అమ్మా ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక అయిన ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.పనులు నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ప్రశాంత్ మున్సిపల్ ఏఈ సురేష్ లు ఉన్నారు.





## ఏడాది క్రితం కంకర పోశారు తారు వేయడం మరిచారు

మహబూబాబాద్ జన సముద్రం న్యూస్ ప్రతినిధి బుధవారం 29 మే గంగారం మండలం గంగారం గ్రామం లోని జెజ్జరివారి గుంపు నుండి గుడిపాడు చివర వరకు గల రోడ్డు దాదాపు 1కిలో మీటరు రోడ్డు కు ఏడాది క్రితం తారు రోడ్డు మంజూరు అయ్యింది ఈ రోడ్డు కు సదరు కాంట్రాక్టర్ ఏడాది క్రితం కంకర పోశాడు కానీ ఇప్పటి వరకు తారు వేయలేదు ఇట్టి రోడ్డు పై బస్సులు ఆటోలు నిత్యం తిరుగుతుండగా రోడ్డు మీద నుండి వచ్చే దుమ్ము కు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అలాగే కంకర పోసి వదిలివేయడం వలన కంకర మీద బైక్లు స్కిడ్ అయ్యి పడ్డ సందర్భాలు లేకపోలేదు కంకర మీద ప్రజలు నడవడం కూడా చాలా ఇబ్బంది గా ఉంది కాబటి సదరు కాంట్రాక్టర్ యిప్పటికైన స్పందించి జెజ్జరివారీ గుంపు నుండి గుదిపాడు వరకు వేయవలిసిన రోడ్డు ను పూర్తి చేయాలని జెజ్జరివారీగుంపు వారు గంగారం మాజీ సర్పంచి జెజ్జరీ సమ్మయ్య గారు కన్నయ్య ముత్తయ్య జేజ్జారీ రాము యూత్ సభ్యులు గణేష్ సురేందర్ సిద్దబోయినా సమ్మయ్య లక్మయ్య రామకృష్ణ ఇంక తదితరులు రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు

## మనస్థాపానికి గురై ధాన్యాన్ని తగలబెట్టిన రైతు



యాదాద్రి భువనగిరి జిల్లా మే.29, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం ముగ్దుంపల్లి గ్రామానికి చెందిన రైతు ఏంజాల సత్యనారాయణ రెండు నెలలు అవుతున్న వడ్లు కొనుగోలు చేయకపోవడంతో మనస్థాపానికి గురై రైతు ఇబ్బంది పడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దే తలగబెట్టడం జరిగింది.ఈ సంఘటనా స్థలాన్ని ముగ్దుంపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ శెట్టి నరేష్ తదితరులు పరిశీలించి మాట్లాడుతూ రైతు ఆరు నెలలు కష్టపడి పండించిన ధాన్యం ఈదురుగాలతో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులు కొందరైతే,కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించిన తర్వాత అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకెత్తి రైతులు నష్టపోతున్న,ఆరా కోరాగా ధాన్యం కొనుగోలు చేపట్టి,పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేపట్టలేక, పూర్తిస్థాయిలో రైస్ మిల్లులకు తరలించలేక పోతున్నారు. ఈ ప్రభుత్వం వడ్లను త్వరగా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.



## అక్క దేవతల ఉత్సవాలు

జన సముద్రం న్యూస్,29మే,ఆత్మకూరు.మండలం లో అక్కమ్మ దేవతలకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా లాగే ఈ ఉత్సవాల్లో మొదటి రోజైనా మంగళవారం బావి దగ్గర గుడికట్ల వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి గిరి గెల గంప ఊరేగింపుగా పొలాల నుంచి ఎంతో భక్తి శ్రద్ధలతో గ్రామంలో నుండి తీసుకెళ్లి గుడిలో అమ్మవారి గంప కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామ ప్రజలు ఎంతో మంది పాల్గొన్నారు.





## ఆశ్రమంలో భారీ కేక్ కటింగ్ భారీ అన్నసంతర్పణ

## కొండేటి జస్వంత్ రాయల్ పుట్టినరోజు సందర్భంగా

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ మే 29ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం ఎగవరెడ్డిపల్లి వాస్తవ్యులు కొండేటి వారి కుటుంబ సభ్యులుఅద్భుత అన్నసంతర్పణకొండేటి .జస్వంత రాయల్ 12వ పుట్టినరోజుసందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం జరిపించారు ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం ఎగవ రెడ్డి పల్లె కొండేటి మణి రాయల్ కొండేటి జ్యోతి రాయల్ దంపతుల ముద్దుల కుమారుడు కొండేటి జస్వంత రాయల్ 12వ పుట్టినరోజు సందర్భంగాతండ్రి కొండేటి మణి రాయల్ తల్లి జ్యోతి రాయల్ తాత శంకరయ్య రాయల్ అవ్వ యానాదమ్మ రాయల్ అక్క లాస్య రాయల్ తమ్ముడు హర్ష రాయల్ చెల్లెలు జోషిక రాయల్. బాబాయి కృష్ణమూర్తి రాయల్ పిన్నమ్మ మాధవి రాయల్ తమ్ముళ్లు ముకుందా రాయల్ మరియు పుణ్య పునీత్ రాయల్జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి 29/05/2024 మధ్యాహ్నం 12:30 నుండి 4 గంటల వరకు అద్భుత అన్నదానం జరిపించారు 29/05/2024 మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి నాలుగు గంటల వరకు కొండేటి వారి కుటుంబ సభ్యులు చేతులమీదుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమమునందు చిన్నారులకు వయో వృద్ధులకు దివ్యాంగులకు స్వయంగా వడ్డించారుబాటసారులు ఆకలి తీర్చుకున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది పుట్టినరోజులు పెద్దల జ్ఞాపకార్థాలు జీవనజ్యోతి ఆనంద నిలయం నందు జరిపించడం జరుగుతున్నది వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదములు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అలాగే ఎవరైనా దాతలు అన్నదానం జరిపించవలసిన వారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 8501005384,9703105755 9014184279 8096480915 9441922121 9440883354

## జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలపై నిషేధం: ఏపీ డీజీపీ



కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ గుప్తా వెల్లడించారు. జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలను నిషేధించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని హోటల్స్, లాడ్జీలలో తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలనూ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# అందరికి అందుబాటులో ఆరోగ్య సురక్ష సేవలు





జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 29ఏలూరు నగర పరిధిలో ప్రతి బుధవారం జరిగే ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య సేవలను నగర ప్రజలు వినియోగించుకోవాలని తద్వారా తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవచ్చని మునిసిపల్ అడిషనల్ కమిషనర్ వీ. చంద్రయ్య సూచించారు స్థానిక ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం గజ్జెలవారిచెరువు వద్ద ఉన్న ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ వైద్య సిబ్బంది అందరూ ఆరోగ్య సురక్ష ద్వారా లభిస్తున్న ఉచిత వైద్య సేవలు గురించి, ఉచిత వైద్య పరీక్షలు గురించి ప్రజలందరికీ చెప్పి ఎక్కువమంది ఈ వైద్య సదుపాయం పొందే విధంగా ప్రజలను సన్నద్ధ పరచాలని దాదాపు 63 రకాల ఉచిత రక్త పరీక్షలు, స్పెషలిస్ట్ డాక్టర్స్ ఉచిత వైద్య పరీక్ష చేస్తారని ప్రజలందరూ ఈ సదుపాయం ఉపయోగించుకోవలని కోరారు. ఈ శిబిరంలో ప్రముఖవైద్యులు లెప్రస్కోపిక్ సర్జన్ డా. కే. విశ్వేశ్వరావు చైత్ర హాస్పిటల్ ఆర్థోపెడిషన్ వైద్యులు పాల్గొని రోగులను పరీక్షించి ఉచిత మందులు ఉచిత వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది. మున్సిపల్ అడిషనల్ కమిషనర్ వి. చంద్రయ్య రోగులతో ముఖాముఖి గా మాట్లాడి వారికి ఇచ్చిన మందులను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ బాలకృష్ణ , అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు హెల్త్ సూపర్వైజర్ హైమావతి హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు

## సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ రాసలీలలు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 29 జంగారెడ్డిగూడెం పట్టణం లోని పేరంపేట రోడ్డు లో విద్యుత్ సబ్ స్టేషన్ లో షిఫ్ట్ ఆపరేటర్ రాసలీలలు బాగోతం గత రాత్రి బట్టబయలు అయ్యింది. కరెంటు పోయిందని సబ్ స్టేషన్ కి స్థానికులు వెళ్లగా విధుల్లో ఉన్న షిఫ్ట్ ఆపరేటర్ మద్యం సేవించి మహిళతో నగ్నంగా కనిపించడంతో ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు.నిన్న ఉదయం నుంచి జంగారెడ్డిగూడెం 9,10 వార్డులలో తెల్లవారుజామున 3:30 కరెంట్ పోవడంతో ఎంతసేపటికి కరెంట్ రాకపోవడంతో స్థానికులు సబ్ స్టేషన్ వద్దకు వెళ్లడంతో సబ్ స్టేషన్ లోపల డ్యూటీలో ఉన్న షిఫ్ట్ ఆపరేటర్ మహేశ్వర రెడ్డి వేరొక మహిళతో నగ్నంగా వివస్త్రులుగా మంచం మీద ఉండటంతో ఆశ్చర్యానికి గురయిన ఏమి చెయ్యాలో తెలియక స్థానిక ప్రజలు ఎలక్ట్రికల్ ఏ. డి కి ఫోన్ చేసి సమాచారం ఎవ్వటంతోసంఘటన స్థలానికి వెళ్లిన ఎ. డి మరియు అధికారులు.వెంటనే గంగు మహేష్ రెడ్డిని సస్పెండ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు.

## జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాలపై నిషేధం: డిజిపి హరీష్ గుప్తా






జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 29ఆంధ్ర ప్రదేశ్ : కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని డీజీపీ హరీశ్ గుప్తా వెల్లడించారు. జూన్ 3, 4, 5 తేదీల్లో మద్యం అమ్మకాల ను నిషేధించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని హోటల్స్, లాడ్జీలలో తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు.సోషల్ మీడియాలో వచ్చే వార్తలనూ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## రియల్ ఎస్టేట్లో నయా ట్రెండ

### అడ్డదారుల్లో అక్రమ లేఅవుట్లు

### అక్కడ ప్లాటింగ్ లేదు అంటున్న పంచాయతీ కార్యదర్శులు

జనసముద్రం : మే 29 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )పెద్దపల్లి మండలంలోని చాలా గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. కొత్తగా ఏర్పడిన పెద్దపల్లి జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉన్న గ్రామాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ రోజు రోజుకి పెరిగిపోతుంది. ప్రభుత్వ నుండి ఎలాంటి డిటిసిపి టిఎస్ఎ అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ లేఔట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ అక్రమ లేఔట్ లో మొదటగా భూమిని చదునుగా చేసి మొరం పోసి అందరూ చూసేలా ఏర్పాటు చేస్తారు. హద్దురాళ్ళు ఏర్పాటు చేయకుండా అట్టి అక్రమ లేఔట్ లో సుద్ద పిండితో రెండు గుంటల చొప్పున స్థలాన్ని గీతలు గీసి చూపిస్తారు . లేదా అట్టి అక్రమ లేఔట్ లో ఎలాంటి సుద్ధ పిండితో గీతాలు గీయకుండా హద్దురాళ్ళు ఏర్పాటు చేయకుండా మొత్తం ఎకరాల ఓపెన్ స్థలాన్ని గుంటలు, గజాల చొప్పున భూమిని కొలిచి కొనుగోలు చేసే వారికి భూమిని అమ్మేస్తున్నారు. ఇట్టి అక్రమ లేఔట్ ల పై గ్రామాల్లో ప్రజలు కార్యదర్శులకు చెప్పిన కార్యదర్శులు అక్కడ ప్లాటింగ్ లేదు అంటున్నారు. ఇదే అదనుగా అదే దారిలో అక్రమ లేఅవుట్ దారులు భూములను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి లక్షల్లో కోట్లల్లో గండి పడుతుంది.



## వనదుర్గమ్మను దర్శించుకున్న నాగేష్ షెట్కార్

జనసముద్రం న్యూస్, మే 29, (పాపన్నపేట) పాపన్నపేట మండల పరిధిలోని శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాతను జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కార్ దర్శించుకున్నారు ఆలయానికి విచ్చేసిన నాగేష్ శెట్కార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పాలక మండలి సందర్భంగా ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి పాల్గొన్నారు



## తలసేమియా పిల్లలకు రెడ్ క్రాస్ చేయూత. చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 29ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తలసేమియా చికిత్స కేంద్రంలో పదిమంది తల సేమియా చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించామని జిల్లా రెడ్క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో రక్త యూనిట్ల నిలవలు తగ్గుతున్నాయని, అయినప్పటికీ క్రమం తప్పకుండా రక్త మార్పిడి జరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సంవత్సరానికి రెండుసార్లు తల సేమియా, సికిల్ సెల్ ఎనీ మియా మీద ప్రత్యేక వైద్య నిపుణులతో క్యాంపులను కూడా నిర్వహిస్తున్నామని. ఈరోజు తల సేమియా సికిల్ సెల్ ఎనీమియా చిన్నారులకు, వారి సహాయకులకు 25 మందికి మానవత సభ్యులు ఎం.సౌమ్య, రవి దంపతులు భోజనం ఏర్పాటు చేశారని, కోనేరు రవీంద్ర డ్రై ఫ్రూట్లను పంపిణీ చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, డాక్టర్ జి స్పందన, మానవత సభ్యులు ఎం సౌమ్య, కే రవీంద్ర, రత్నాకరరావు, అజయ్ బాబు, కె.వి రమణ తదితరులు పాల్గొన్నారు.



## మాకినేని పెద రత్తయ్య ని కలిసిన యాగంటి

జనసముద్రంన్యూస్,మే29, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు మరియు మాజీ మంత్రివర్యులు మాకినేని పెద రత్తయ్య ని గుంటూరు లోని ఆయన నివాసంలో మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు 29.5.2024 అనగా బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



## భువనగిరి-చిట్యాల రహదారిపై వాహనాల తనిఖీ

యాదాద్రి భువనగిరి జిల్లా మే.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు.తనిఖీలలో 15 నెంబర్ ప్లేట్ లేని వాహనాలు,25 హెల్మెట్, సరైన ధ్రువపత్రాలు లేని మొత్తం 70 కేసులు నమోదు అయినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.రవాణా శాఖ నియమ నిబంధనలకు అనుకూలంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ఎక్కువగా హెల్మెట్ లేని కేసులు నమోదవుతున్నాయన్నారు.హెల్మెట్ ను తప్పక వాడాలన్నారు.

# కబ్జాకు గురైన గార్ల పెద్ద చెరువు

## అక్రమ మట్టి వ్యాపారుల దందాకు హద్దు అదుపు లేదు పట్టించుకోని ఇరిగేషన్ రెవెన్యూ డిపార్ట్మెంట్స్.

## గత 20 రోజుల నుండి అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు.




జనసముద్రం న్యూస్ మే 29 మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికే తల మాణిక్యం అయినా గార్ల పెద్ద చెరువులో గత 20 రోజు నుండి అధికార అండదండలతో యాదేచ్ఛగా ఏలాంటి అనుమతులు లేకుండా మట్టి తోలకాలు మరియు తీసిన మట్టిని చెరువు శిఖంలో పోస్తు చేరువును కబ్జా చేస్తున్న పట్టించుకోని రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న భూ బకాసురులు తక్షణమే ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామన్న గ్రామ ప్రజలు.



# గడువులోగా పనులు పూర్తి చేయాలి కలెక్టర్ రాహుల్ రాజ్

జన సముద్రం న్యూస్, మే 29 (పాపన్నపేట ) అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అధికారులకు సూచించారు పాపన్నపేట మండల పరిధిలోని పొడ్చనపల్లి, ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా గుర్తించి జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు



# బీరయ్యపట్నాలలో చలివేంద్రము ఓపెన్ చేసిన ఎంపిటిసి కట్టెకోలతార లక్ష్మణ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం గ్రామం సాంబయ్య పల్లె మరియు కాట్న పెల్లి లోని బీరయ్య పట్నాలు గత వారంరోజుల నుండి ఘనంగా యాదవ కులస్తులు అంగరంగ వైభవంగా దేవుని ఇలవేపుగా కొలుస్తూ ప్రతి ఇంటి నుండి నైవేద్యాలతో పాటు బోనాలు ముక్కులు చెల్లించుకున్న స్థానిక ప్రజలు ఒగ్గు కళాకారులతో ఆటపాటలతో ఘనంగా బీరయ్యపట్నాలు ఈనెల24 తారీకు మొదలుకొని 31వ తేదీ వరకు కొనసాగుతున్న బీరయ్య పట్నాలలో మన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాట్నపల్లి ఎంపీటీసీ కట్టెకోల తార లక్ష్మణ్ ఆధ్వర్యంలో వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థంగా సాంబయ్య పల్లె కాట్న పెల్లిలో బీరయ్యపట్నాలు జరుగుతున్న సందర్భంగా బీరయ్యపట్నాలు ముగిసే వరకు చల్లటి నీరు స్థానిక ప్రజలకు కూల్ క్యాన్లతో చలివేంద్రము ఓపెన్ చేసి త్రాగునీరు అందిస్తున్నారు.

# లారీ బైక్ డీ వ్యక్తికి గాయాలు



యాదాద్రి భువనగిరి జిల్లా మే.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం టేకులసోమారం సమీపాన భువనగిరి-చిట్యాల ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.భువనగిరి వైపు వస్తున్న తుర్కపల్లి మండలం పెద్దతండాకు చెందిన బుచ్చా (65)ను లారీ ఢీ కొట్టింది.గాయాలైన క్షతగాత్రుని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# 31లోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి:కలెక్టర్ హనుమంతు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.29,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జన సముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం శివారెడ్డి గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతు సందర్శించి కొనుగోళ్లను పరిశీలించి మాట్లాడారు.ఈ నెల 31 లోగా ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.కొనుగోళ్ల పూర్తి కావస్తున్నందున ఈరోజు కొనుగోలు కేంద్రాన్ని మూసివేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈ నెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

# దేరా బాబానే మించిపోయిన... ముకట్ల అమరమ్మ ,, అలియాస్ కావమ్మ

## నీవు ఆరు సంవత్సరాలు ఆమెతో సంసారం చేశావు...?? నీవు ఇచ్చిన 20 లక్షలు సరిపోయింది పో... అంటున్నాడు ఆగ్రామానికి పెద్దమనిషి , రాజకీయ నాయకుడు..

## ఇటువంటి వాళ్ళ ప్రోత్సాహం వల్లే అటువంటి దొంగలు తయారవుతున్నారు..., వీరు గ్రామంలో పెద్ద మనుషుల..? లేక ఆ దొంగ స్వాములకు కమీషన్ బ్రోకర్ల...??

## అమ్మవారి విగ్రహం పక్కనే..! నాతో సహజీవనం చేసిన...! వీడియోలు మీరే చూడండి..! అని చూపిస్తున్న బాధ్యుడు.

## ఆ వీడియోలు చూసి, కంగుదిన్న విలేకరులు..??

## అన్ని ప్రూఫ్లతో...! పెన్ డ్రైవ్ తో..! రిపోర్టర్లకు ఇచ్చిన బాధ్యుడు..!! మీరే నాకు న్యాయం చేయాలని కన్నీరు మున్నీరై ఏడుస్తున్న బాధ్యుడు...



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 29 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో మేజర్ పంచాయితీ అయినటువంటి అనంతరాజుపేట గ్రామ పరిధిలో కట్ల అమరమ్మ అలియాస్ కావమ్మ అని చెప్పబడిన బూటకపు కామాంధు పిశాచి..!!వివరాల్లోకి వెళితే:- వేరే మతానికి సంబంధించిన జాకీర్ అని నేను, ముక్కట్ల అమరమ్మ అలియాస్ కావమ్మ అనే మహిళ హిందూ సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజించుకునే కావమ్మ తల్లి అవతారమని చెప్పుకొని, ఆరోగ్యం సరిగా లేకపోవడం వల్ల నాకు వేరే వాళ్ళు ఆమె దగ్గరికి వెళ్ళమని సలహా ఇస్తే వెళ్లిన నన్ను, నీకు పెద్ద దోషముందని వెంటనే నీకు శక్తి స్వరూపమైన దుర్గమ్మకు ఇచ్చి పెళ్లి చేయాలని చెప్పి, బంగారంతో తయారు చేసిన తాళి, మరియు బంగారం నగలు తెప్పించి, దుర్గమ్మ విగ్రహానికి నాకు పెళ్లి చేసి, నేటి నుండి నువ్వు కూడా దేవుడు అని చెప్పి ,ఇప్పుడు మీ ఇద్దరికీ పెళ్లి అయింది కాబట్టి సంసారానికి ఒక శరీరం కావాలి...!! కాబట్టి కావమ్మ నాలో ఆవహిస్తుంది. కావున వెంటనే ఇంకో తాళి తీసుకొని వచ్చి చీరాసారతో మరియు నగలతో నన్ను పెళ్లి చేసుకోమని చెప్పిందని, ఆల్రెడీ పెళ్లయిన తను... తన భర్త బిడ్డలు కోడళ్ళు సమక్షంలో నాతో తాళి కట్టించుకుని వారి ముందర సంసారం చేసింది.... ఆరు సంవత్సరాలు గడిచిన తర్వాత నా ఆరోగ్యం మెరుగు అవ్వకపోవడం వల్ల నేను ఆమెను నిలదీస్తూ వచ్చాను.... అంతేకాక నాలాగే నలుగురు బాధితులు పెళ్లి చేసుకున్న వారు వచ్చి, నా ముందే నిలదీయడం జరిగింది....! అది చూసిన నేను ఇంత పెద్ద మోసం ఎలా చేస్తున్నావ్ అని అడగ్గా, ఆమె, ఆమె కొడుకులు, ఆమె భర్త, ప్రజల కానుకలతో ప్రభుత్వ కళ్ళు కప్పి నిర్వహిస్తున్న బీడీ కాలేజ్ లోకి నన్ను తీసుకెళ్లి, కొట్టి నా బట్టలు విప్పి నా అంగాన్ని కొయ్య పోయారు. వారం రోజులు నన్ను తీవ్రంగా కొట్టి హింసించి చంపబోయారు. వారి కాళ్ళ మీద పడి నేను ఈ విషయం బయటికి చెప్పను..!! అని బతిమాలి అడుక్కున్నాను..!!ఈ బీఈడీ కాలేజీలో జరుగుతున్న అన్యాయాలు బయటికి చెప్పకూడదని.. నాతో ప్రమాణం చేయించుకున్నారు, బీఈడీ కాలేజీలో కావమ్మ కొడుకులు విద్యార్థినిలతో చేస్తున్న అసభ్యకర పనులు చాలా ఉన్నాయి, మరియు ఆమె భర్త విద్యార్థినులతో చాలాసార్లు అసభ్యకరంగా ఉండడం నేను చూశాను, ఈ విషయాలన్నీ నేను చెప్పను అని వాళ్ళ కాళ్ళ మీద పడి రాగే పడితే నన్ను వదిలిపెట్టారు..? అక్కడనుండి ప్రాణాలు దక్కించుకొని ఊరి పంచాయతీ ప్రజల దగ్గరికి వెళ్ళగా వారు నా దగ్గర ఆధారాలు తీసుకొని స్టేషన్కు తీసుకెళ్లి ఎస్ఐ గారితో మాట్లాడుకుని ఆయనకు డబ్బులు ఇచ్చి ఎటువంటి కేసు పెట్టకుండా రైల్వే కోడూరు పోలీస్ స్టేషన్లో మూడు రోజులు నాకు తిండి ,నీళ్లు, పెట్టకుండా లాకప్ లో పెట్టి కొట్టడం జరిగింది.. న్యాయం చేయాల్సిన ఎస్సై మరియు పంచాయతీ పెద్దలు ఈ విషయం బయటికి చెబితే నీ మీద కావమ్మ కోడళ్లను కూతుళ్లను రేప్ చేశావని దొంగ కేసు పెడతామని బెదిరించారు... దీంతో భయపడి పోయిన నేను ఏం చేయాలో తోచక, ఆర్థికంగా పూర్తిగా నష్టపోయి పెళ్లి కాకుండా పోయిన నాకు ఎవరు చూసుకోలేక అనాథగా మిగిలిపోయాను, ఇక ఆత్మహత్య చేసుకోబోతుండగా రైల్వే కోడూరు పాత్రికేయులుకు నేను చెప్పుకున్నాను వారు నన్ను ధైర్యంగా ఉండమని చెప్పారు, హిందూ సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించుకునే అక్కదేవతలు, కాళికా తల్లి, మరియు వాసవి కన్యకా పరమేశ్వరి తల్లి, వారి పేర్లు ఎత్తుతూ ఎంత పవిత్రమైన కావమ్మకు, నాకు పెళ్లి చేసి, ఆమెతోను సంసారం చేస్తున్నామని ఆరేళ్లు ఆ తల్లిని కించపరిచిన ఇలాంటి రాక్షస మనుషులను ఈ సమాజంలో అన్వారులుగా ప్రకటించాలని.. మరి నాలాంటి బాధితులు తయారు కాకూడదని.. నష్టపోయిన బాధితులను గుర్తించి వారికి తగిన న్యాయం చేసి, ఇలాంటి కామ రాక్షసులు ఉండ కుండా చూడాలని మరియు ఇలాంటి రాక్షసులను డబ్బుల కోసం దేవతల పేర్లు చెప్పుకొని చేసే దుర్మార్గప్ప పనులను కొంతమంది చూసి చూడనట్టు పట్టించుకోకుండా ఉండడం వలన మరియు ప్రశ్నించకుండా ఉండడం వలన ఎంతోమందికి ద్రోహం చేస్తూ పోతున్న వీళ్ళ కుటుంబము...! ప్రజలు మూఢనమ్మకాలు నమ్మకుండా, అప్రమత్తంగా ఉండాలని నేను ధైర్యంగా చేస్తున్న పోరాటమిది... నా దగ్గర అన్ని సాక్షాధారాలు ఉన్నాయి, హిందూ మనోభావాలను భంగం కలిగించే ఇలాంటి చర్యలను పోలీసులు ఎలా ఉపేక్షించారు..??నేను అన్ని ఆధారాలు చూపించినప్పటికీ వారికి శిక్ష వేయకుండా... ఈ సంవత్సరం కూడా జాతర జరిపిస్తుంది.. ఇటువంటి వారిని ఇంకా ప్రోత్సహిస్తూ ఉన్నటువంటి అమాయక ప్రజలు .అన్ని ఆధారాలు చూపించి వీళ్లు దేరా బాబా కన్నా పెద్ద దొంగలు అన్ని సాక్షాదారాలతో చూపించిన పట్టించుకోని పోలీసు యంత్రాంగం... అంటే ఇది పోలీసుల లోపం కాదా...అని మీడియా సోదరులు ఎదురుగా నేను ప్రశ్నిస్తున్నాను.. హిందూ దేవీ దేవతల మీద నాకున్న అపార నమ్మకము మరియు భక్తి వల్ల ఈ జాతర జరగకుండా ప్రజలను కాపాడాలని మీడియా ముఖంగా కోరుకుంటున్నాను.... అని ఉద్వేగముతో మీడియా ముందు వాపోయిన బాధితుడు జాకీర్..



# వైసిపి గెలుపు ఖాయం : గుడిసె శివన్న

జనసముద్రం ప్రతినిధి, పెద్దకడబూరు : సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ గెలుపు ఖాయమని కర్నూలు జిల్లా కురవ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న అన్నారు.బాలనాగిరెడ్డి నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందాలని శ్రీశైలంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గుడిసె శివన్న. మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి నాల్గవ సారి భారీ మెజార్టీతో విజయం సాధించాలని రెండవ సారి జగన్మోహన్ రెడ్డి సిఎంగా 9 తేదీన ప్రమాణ స్వీకారం చేసేవిధంగా అశ్శీసులు ఇవ్వాలని శ్రీశైలంలో సాక్షిగణపతి స్వామి, భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని గుడిసె శివన్న కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు వేడుకొన్నారు.




# కోటక్ బ్యాంకు వినియోగదారులకు అలర్ట్.. సర్వీస్ చార్జీల్లో భారీ మార్పులు.. తప్పక తెలుసుకోవాల్సిందే

సేవింగ్స్, శాలరీ ఖాతాలపై రెండు సేవలకు ఛార్జీలను కోటక్ మహీంద్రా బ్యాంక్ సవరించింది. ఇవి మే ఒకటో తేదీ నుంచే అమలులోకి వచ్చాయి. బ్యాంక్ సగటు బ్యాలెన్స్, నగదు, ఏటీఎమ్ లావాదేవీల పరిమితులు, స్టాండింగ్ ఇన్స్ట్రక్షన్ వైఫల్యాల కోసం రుసుము, ఉచిత చెక్‌బుక్‌ల పరిమితి కోసం ప్రమాణాలను అప్‌డేట్ చేసింది.కోటక్ బ్యాంకు వినియోగదారులకు అలర్ట్. సర్వీస్ చార్జీల్లో భారీ మార్పులు.. తప్పక తెలుసుకోవాల్సిందే..మన ఆర్థిక లావాదేవీలన్ని బ్యాంకుల ద్వారానే జరుగుతాయి. పొదుపు చేయాలన్నా, వివిధ పథకాలలో పెట్టుబడి పెట్టాలన్నా ఖాతా అనేది చాలా అవసరం. ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు బ్యాంకు ఖాతాలలోనే జమ అవుతాయి. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పథకాల నుంచి లభించే ప్రయోజనాన్ని కూడా దానిలోనే వేస్తున్నారు. ఆఖరికి ఉపాధి కూలీలకు ఇచ్చే వేతనం కూడా బ్యాంకు ఖాతాలోనే జమ అవుతుంది.అనేక రాయితీలు..దేశంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులున్నాయి. వీటితో పాటు పోస్టాఫీసుల్లోనూ ఖాతాలను ప్రారంభించవచ్చు. ప్రజలను ఆకర్షించడానికి ముఖ్యంగా బ్యాంకులు తమ ఖాతాదారులకు అనేక రాయితీలు ప్రకటిస్తాయి. ఈ నేపథ్యంలో ప్రైవేటు రుణదాత అయిన కోటక్ మహీంద్రా బ్యాంకు సేవింగ్స్, శాలరీ ఖాతాలపై రుసుములను సర్దుబాటు చేసింది. ఆ వివరాలను తెలుసుకుందాం.మే ఒకటి నుంచి అమలు..సేవింగ్స్, శాలరీ ఖాతాలపై రెండు సేవలకు ఛార్జీలను కోటక్ మహీంద్రా బ్యాంక్ సవరించింది. ఇవి మే ఒకటో తేదీ నుంచే అమలులోకి వచ్చాయి. బ్యాంక్ సగటు బ్యాలెన్స్, నగదు, ఏటీఎమ్ లావాదేవీల పరిమితులు, స్టాండింగ్ ఇన్స్ట్రక్షన్ వైఫల్యాల కోసం రుసుము, ఉచిత చెక్‌బుక్‌ల పరిమితి కోసం ప్రమాణాలను అప్‌డేట్ చేసింది.




# రూ. 8వేలతో.. రూ. 25లక్షలు సంపాదించే అవకాశం.. ఈ లెక్క చూడండి ఆశ్చర్యపోతారు

ఈ పథకాన్ని అన్ని పోస్టాఫీసులు, అన్ని బ్యాంకులు అందిస్తున్నాయి. వాటిల్లో దేశంలోని అతి పెద్ద రుణ దాత అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఓ ప్రత్యేకమైన పీపీఎఫ్ పథకాన్ని అందిస్తోంది. దీనిలో మీరు రూ. 8,000 చొప్పున పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయానికి రూ. 25.24లక్షలు వస్తుంది. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..కాలంలో ప్రతి ఒక్కరూ పొదుపు మార్గంలో ప్రయాణిస్తున్నారు. ఎంతో కొంత మొత్తాన్ని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో పెట్టుబడి పథకాలకు డిమాండ్ పెరుగుతోంది. మార్కెట్లో అనేక రకాల పథకాలు అందుబాటులో ఉన్నా.. ఎక్కువ శాతం మంది పోస్టాఫీసులు, జాతీయ బ్యాంకుల్లోనే తమ పెట్టుబడి సురక్షితంగా ఉంటుందని భావిస్తున్నారు. వీటి ప్రభుత్వ మద్దతు ఉంటుందన్న భావన వారిలో ఎక్కువగా ఉంటోంది. వడ్డీ కాస్త తక్కువైనా తమ పెట్టుబడికి గ్యారంటీ రాబడి రావాలని, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నారు. మీరు ఇలాంటి ఆలోచనలోనే ఉంటే మీకో మంచి పథకం అందుబాటులో ఉంది. అది పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్). ఈ పథకాన్ని అన్ని పోస్టాఫీసులు, అన్ని బ్యాంకులు అందిస్తున్నాయి. వాటిల్లో దేశంలోని అతి పెద్ద రుణ దాత అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) ఓ ప్రత్యేకమైన పీపీఎఫ్ పథకాన్ని అందిస్తోంది. దీనిలో మీరు రూ. 8,000 చొప్పున పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయానికి రూ. 25.24లక్షలు వస్తుంది. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..ఎస్బీఐ స్పెషల్ పీపీఎఫ్ స్కీమ్..ఎస్బీఐ అందిస్తున్న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్ దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. దీనిలో మీరు మీరు చాలా కాలం పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఈ పథకం కింద బ్యాంకు మంచి వడ్డీ రేట్ల ప్రయోజనాన్ని అందిస్తోంది. ఈ పథకంలో మీ పెట్టుబడి మొత్తం 15 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. ప్రస్తుతం, ఈ పీపీఎఫ్ పథకంలో 7.1 శాతం వడ్డీని అందజేస్తున్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు వడ్డీ రేట్లను సవరిస్తూనే ఉంటుంది.500తో పెట్టుబడిని ప్రారంభించవచ్చు..ఈ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్‌లో ఏటా కనీసం . 500, గరిష్టంగా రూ. 1.5 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. ఇక్కడ మీరు మీ పిల్లల భవిష్యత్తును భద్రపరచడానికి వారి పేరు మీద కూడా పెట్టుబడి పెట్టవచ్చు. అదే సమయంలో, దానిపై వచ్చే వడ్డీ కూడా సెక్షన్ 10 కింద పన్ను పరిధికి దూరంగా ఉంటుంది.ఆన్‌లైన్‌లో ఖాతా తెరవవచ్చు..ప్రస్తుతం, 15 సంవత్సరాలలో మెచ్యూర్ అయ్యే ఈ పీపీఎఫ్ ??పథకంలో 7.1 శాతం వార్షిక వడ్డీ అందిస్తున్నారు. బ్యాంకుతో పాటు, మీరు పోస్టాఫీసులో కూడా పీపీఎఫ్ ఖాతాను తెరవవచ్చు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తన కస్టమర్లకు ఆన్‌లైన్ ఖాతా తెరిచే సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. మీరు మీ సేవింగ్స్ ఖాతా సహాయంతో దీన్ని తెరవవచ్చు. దీని కోసం మీరు బ్యాంకు శాఖకు వెళ్లవలసిన అవసరం లేదు. ఆన్‌లైన్‌లో మీ ఖాతాలోకి లాగిన్ చేయడం ద్వారా మీరు దీన్ని తెరవవచ్చు.నెలవారీ రూ.8000 పెట్టుబడితో..స్టేట్ బ్యాంక్ ఈ ప్రత్యేక పథకంలో మీరు ప్రతి నెలా రూ. 8000 పెట్టుబడి పెడితే, మీరు లక్షల విలువైన నిధులను సేకరించవచ్చు. లెక్కల ప్రకారం, నెలకు రూ. 8000 డిపాజిట్ చేయడం ద్వారా, ఒక సంవత్సరంలో రూ. 96,000 జమ అవుతుంది. 15 సంవత్సరాలలో మొత్తం డిపాజిట్ మొత్తం రూ.14,40,000 అవుతుంది. డిపాజిట్ చేసిన ఈ మొత్తానికి 7.1 శాతం వడ్డీ ఇవ్వబడుతుంది. కాబట్టి లెక్క ప్రకారం మెచ్యూరిటీలో రూ.25,24,544 ఫండ్ సిద్ధంగా ఉంటుంది. మీరు పెట్టుబడి పెట్టిన మొత్తం రూ. 14,40,000 కాగా మీకు రూ. 10,84,544 వడ్డీ లభిస్తుంది.

# వాలంటీర్ ఇంట్లో దొరికిన నాటు బాంబులు



జనసముద్రంన్యూస్, మే29, పల్నాడు జిల్లా , బెల్లంకొండ మండలం : ఎన్నికల పోలింగ్ రోజున మొదలైన ఘర్షణలు పల్నాడు జిల్లాను ఇంకా అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా జిల్లాలో మరోసారి నాటు బాంబులు కలకలం రేపాయి. అలర్ట్ అయిన పోలీసులు.. వాటిని స్వాధీనం చేసుకుని.. నాటు బాంబులను దాచిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలోకి వెళ్తే ....పల్నాడు జిల్లా బెల్లంకొండ మండలం లోని నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు కలకలం రేపాయి. ఏకంగా ఓ ప్రభుత్వ వాలంటీర్ ఇంట్లోనే ఈ బాంబులు కనిపించాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకుని.. పోలీసుల అలర్ట్ అయ్యారు. కౌంటింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నారు పోలీసులు. ముఖ్యంగా పల్నాడు జిల్లాలో అణువణువూ గాలిస్తున్నారు.ఈ క్రమంలోనే బుధవారం నాడు నాగిరెడ్డిపాలెంలో పోలీసులు సోదాలు చేపట్టారు. ఓ వాలంటీర్ ఇంట్లో నాటు బాంబులు కనిపించాయి. వెంటనే వాటిని సీజ్ చేశారు పోలీసులు. వాలంటీర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాలంటీర్ తండ్రి వైసీపీకి చెందిన నాయకుడు కావడం మరో విశేషం. దీంతో వాలంటీర్‌ను, అతని తండ్రిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు.కొద్ది రోజులకు ముందు కూడా పలువురు వైసీపీ నేతల ఇళ్లలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులు దొరికాయి. జిల్లాలోని గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో వైసీపీ నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు లభించాయి. ఎన్నికల వేళ జరిగిన గొడవల నేపథ్యంలో పోలీసులు పిన్నెల్లిలో తనిఖీలు చేపట్టగా.. ఈ బాంబులు లభించాయి. ఇప్పుడు నాగిరెడ్డిపాలెంలో నాటు బాంబులు దొరకడం కలకలం రేపుతోంది. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అల్లర్లు సృష్టిస్తారోనని ప్రజల్లోనూ భయాందోళనలు నెలకొన్నాయి.




## జర్నలిస్టుల సంక్షేమానికి టి.డబ్ల్యూ.జే.యఫ్. కృషి చేస్తుంది

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 29 మే : జమ్మికుంట మున్సిపల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారి యొక్క ముఖ్య డిమాండ్ అయిన హెల్త్ కార్డు, నివేషణా స్థలాలు, రైల్వే పాసులను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫోర్త్ స్టేట్ అని చెప్పుకునే జర్నలిస్టులకే రక్షణ లేకుండా పోతుందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే కలం కార్మికులకు గుర్తింపు లేకుండా పోతుందని అన్నారు. అనంతరం అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి టీ.డబ్ల్యూ.జె.ఎఫ్. కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల యోహన్, ప్రధాన కార్యదర్శి అయిత రాధా కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరికెల్ల భానుచందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏబూషి సంపత్, కోశాధికారి సుధాకర్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, యూనియన్ సభ్యులు తాళ్ళపెల్లి రాజు, యం.డి. రఫీ, శ్రీకాంత్, కందుకూరు రాజు, అంబాల శ్రీరామ్, అంబాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాల్దీవులు.. తటస్థ వైఖరి

**మాల్ది వుల కొత్త అధ్యక్షునిగా ఎన్నికైన మహమ్మద్ మయిజ్జు తమ దేశం చైనా, భారత్‌లతో సమాన దూ రాన్ని పాటించాలని అనుకుంటున్నదని స్పష్టం చేశారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత తమ దేశంలో భారత సైనికులను వెనక్కి పంపివేస్తానని కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. దీంతో ఆయన చైనాకి దగ్గర కావడం కోసమే ఈ ప్రకటన చేసి ఉంటారన్న విశ్లేషణలు వచ్చాయి. ఆసియాలో అతి పెద్ద దేశాలైన చైనా, భారత్‌ల మధ్య వివాదాలను దృష్టిలో పెట్టుకుని ఆయన తమది చిన్న దేశమనీ, పొరుగువారితో శత్రుత్వాన్ని పెట్టుకోలేమని ఇప్పుడు స్పష్టం చేశారు.**



దౌత్యరంగంలో తలపండిన వ్యక్తిగా ఆయన ఈ మాట అన్నారేమోననిపిస్తోంది. ప్రపంచంలో ఏప్రాంతంలో చూసినా పెద్ద దేశాల మధ్య ఘర్షణలో చిన్నదేశాలు నలిగి పోతున్నాయి. ఆయుధాలు, చమురు సరఫరాల పేరిట చిన్న దేశాలను లొంగ దీసుకోవాలని పెద్దదేశాలు ప్రయ త్నిస్తున్నాయి. భారత్ అలాంటిది కాదని తెలుసున్నా, తమ దేశం తటస్థ వైఖరిని అనుసరిస్తుందని చాటడానికి భారత సైనికులను పంపివేస్తామన్న ప్రకటన చేశారు. ఆ ప్రకటనతో మాల్ది వులు చైనా పంచన చేరబోతోందన్న కథనాలు వెలువడ్డాయి. పైగా, ఆసియాలో చిన్న దేశాలను ఏదో ప్రయోజనాలను ఆశపెట్టి తన వైపు తిప్పుకోవడానికి చైనా ప్రయత్నిస్తోంది. ఇందుకు ఉదాహరణలుగా శ్రీలంక, నేపాల్, భూటాన్‌లకు గాలం వేయడానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను గురించి చెప్పవచ్చు. తమ దేశం నుంచి భారత్ దళాలను పంపి వేసి చైనీస్ దళాలను ఆయన అనుమతిస్తారన్న కథనాలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో భారత్‌తో శత్రుత్వం ఏర్పడుతుందేమోన్న బెదురు ఆయనలో కలిగి ఉండవచ్చు. అది సహజం కూడా. భారత్ నుంచి మాల్ది%ు%వులు అనేక ప్రయోజనాలను పొందుతోంది. మధ్య ఆసియా నుంచి తూర్పు ఆసియాకు వెళ్ళే కీలక మైన సముద్ర మార్గం మాల్దివులకు సమీపంలోనే ఉంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమాన వ్యవస్థలు మాల్దివులకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే, మాల్ది వులకు చైనా నుంచి కన్నా భారత్ నుంచే ఎక్కువ సాయం అందుతోంది. ఇందులో సాంకేతికమైన సా యం చాలా విలువైనది. ఆ విషయం మహ్మద్ మయిజ్జు కి తెలుసు. అందుకే, భారత్ తమను దూరంగా పెడుతుందేమోనన్న వెరపుతో ఈ తాజా ప్రకటన చేసి ఉంటారు.అంతేకాక, చైనా మిత్ర దేశంగా ముద్ర వేయించుకోవడానికి ఇష్టపడదు. ప్రస్తుతపరిస్థితుల్లో చైనాకు దూరంగా ఉండటమే మంచిదన్న అభిప్రాయం ఆసియా దేశాల్లో స్థిరపడుతోంది. మాల్ది-వుల్లో భారత సిబ్బంది ప్రస్తుతం 75 మంది వరకూ విధులను నిర్వహిస్తున్నారు. మాల్ది వులకు మాత్రమే కాకుండా, చిన్న దేశాలన్నింటికీ భారత్ మౌలిక సదుపాయాల కల్పనలో తోడ్పడుతోంది. ఆధునిక కాలంలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యం బాగా పెరిగింది. ముఖ్యంగా, రేవులు, రహదారుల నిర్మాణాలలో భారత్ సహాయ, సహకారాలను చిన్నదేశాలు ఆశిస్తున్నాయి. చిన్నదేశాల అవసరాలు, ఆకాంక్షలను కనిపెట్టి వాటికి గోరంత సాయం అందించి కొండంత ప్రతిఫలాన్ని పొందాలని చైనా చూస్తోంది. ఈ విషయం తెలియకనే శ్రీలంక చైనా ఉచ్చులో పడింది. దాని నుంచి బయట పడటానికి ఇప్పుడు నానా తంటాలు పడుతోంది. శ్రీలంక మాజీ అధ్యక్షుడు రాజ పక్స నిర్వాకం వల్ల చైనా వలలో పడింది. దాని నుంచి బయటపడేందుకు ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే్న తీవ్రంగా కృషి చేస్తున్నారు. అలాగే, నేపాల్‌లో పూర్వపు ప్రధాని కేపీ శర్మ ఓలి ప్రదర్శించిన అత్యుత్సాహంవల్ల చైనాకి బాగా దగ్గరయ్యింది. ప్రస్తుత ప్రధాని పుష్పకమల్ అలియాస్ ప్రచండ తమ దేశం తటస్థ దేశమనిపించుకోవడానికి నానా తంటాలు పడు తున్నారు. ఇటీవల భూటాన్‌ని కూడా వలలో వేసుకోవ డానికి చైనా ప్రయత్నాలను ప్రారంభిం చింది. భారత్‌తో సన్నిహితంగా ఉన్న ఈ దేశాల న్నింటినీ తన వలలో వేసుకోవడానికి చైనా తీవ్ర యత్నాలు సాగిస్తోంది. ఈ నేపథ్యంలో మాల్దివుల కొత్త అధ్యక్షుడు మహ్మద్ మయిజ్జుని మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ విషయాన్ని గ్రహించడం వల్లనే ఆయన తమ దేశానికి భారత్, చైనాలు సమానమేనన్న ప్రకటన చేయాల్సి వచ్చింది. ఆగ్నేయాసియా దేశాలతోనూ, జపాన్‌తోనూ ఉన్న సాన్నిహిత్యం దృష్ట్యా భారత్ పలుకుబడి పెరిగింది. చనాకి వ్యతిరేకంగా ఏర్పడిన క్వాడ్ కూటమి వల్ల కూడా భారత్‌పై ఆధారపడే దేశాల సంఖ్య పెరిగింది. ఇవన్నీ దృష్టిలో ఉంచుకునే మహ్మద్ మయిజ్జు భారత్‌కి ఆగ్రహం కలిగించరాదని తాజా ఇంటర్వ్యూలో ఈ ప్రకటన చేసి ఉంటారు.



## ఫలితాలకు ముందు అప్రమత్తత

### వరుసగా మూడోరోజూ నష్టపోయిన స్టాక్ మార్కెట్లు

ముంబై, మే 28:సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చేవారం విడుదలకానుండటంతో మదుపరుల్లో టెన్షన్ నెలకొన్నది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో వరుసగా మూడోరోజు మంగళవారం సూచీలు నష్టపోయాయి. పవర్, ఆయిల్, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురికావడంతో 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 220 పాయింట్లు నష్టపోయి 75,170.45 వద్ద స్థిరపడింది. 75,585 నుంచి 75,083 శ్రేణిలో కదలాడిన సూచీలు చివరకు నష్టాల్లోకి జారుకున్నాయి. అటు ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ సైతం 44.30 పాయింట్లు కోల్పోయి 22,888.15 వద్దకు పడిపోయింది. ఎన్నికల ఫలితాల వరకు స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకుల్లో కొనసాగనున్నాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ, టాటా మోటర్స్‌లు ఒక్క శాతానికిపైగా నష్టపోయాయి. వీటితోపాటు టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్, మారుతి, ఐటీసీ, కొటక్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, నెస్లె, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టీసీఎస్, సన్‌ఫార్మాలు కూడా పతనం చెందాయి. కానీ, ఏషియన్ పెయింట్స్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, మహీంద్రా, ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీలు ఆకట్టుకున్నాయి. బీఎస్‌ఈ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు నష్టాల్లో ట్రేడయ్యాయి. రియల్టీ రంగ షేర్లు అత్యధికంగా 2.22 శాతం నష్టపోగా..పవర్ 1.86 శాతం, యుటిలిటీ 1.55 శాతం, సేవలు 1.37 శాతం, టెలికమ్యూనికేషన్ 1.26 శాతం, ఇండస్ట్రీయల్స్ 1.08 శాతం, క్యాపిటల్ గూడ్స్ షేర్లు తగ్గాయి. డిసెంబర్ నాటికి 24,500కి నిఫ్టీ ఈ ఏడాది చివరినాటికి నిఫ్టీ 24,500 పాయింట్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఎంకీ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ అంచనావేస్తున్నారు. ఇదే క్రమంలో వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి 26,500 పాయింట్లను అధిగమించవచ్చునని అభిప్రాయపడింది. ప్రస్తుతం 22,888 పాయింట్ల స్థాయిలో ఉన్నది. ఇటీవల రికార్డు స్థాయి 23,110 పాయింట్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

# చైనాలో పెట్టుబడులు తిరోగమనం

చైనాలో కరోనా వ్యాప్తి కారణంగా పలు విదేశీ కంపెనీ లు ఇతర దేశాలకు తరలిపోయాయి. ఇప్పుడు ద్రవ్యోల్బ ణం కారణంగా ప్రతిష్టాత్మకమైన కంపెనీలు బిచాణా సర్దేసుకుంటున్నాయి. అంతేకాక, చైనాలో విదేశీ పెట్టు బడిదారులకు వడ్డీ రేట్లు బాగా తక్కువగా ఉండటం ప్రధాన కారణం. వడ్డీ రేట్లు మాత్రమే కాకుండా, అమెరి కా, చైనాల మధ్య సంబంధాల్లో అనిశ్చిత స్థితి మరో కారణం. చైనా సెంట్రల్ బ్యాంకు తమ దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు వడ్డీరేట్లను తగ్గించవచ్చని హ్యాంగ్‌సంగ్ బ్యాంకుకి చెందిన ప్రధాన ఆర్థిక వేత్త డాన్ వాంగ్ తెలిపా రు. ఫలితంగా చైనా కరెన్సీ యువాన్‌పై మరింత ఒత్తిడి పెరగవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్థిక రంగం లో సెంటిమెంట్లు బలపడితే పరిస్థితి మెరుగు పడవచ్చ నీ, లేని పక్షంలో సెంట్రల్ బ్యాంకు కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని డాన్‌వాంగ్ అన్నారు. చైనా నుంచి విదేశీ కంపెనీలు తరలి వెళ్ళిపోవడానికి మరో కారణం కూడా ఉంది. చైనా కంపెనీలకు హాంకాంగ్‌లోని సంస్థల తో వాణిజ్య సంబంధాలు ఎక్కువ. హాంకాంగ్‌తో చైనా ప్రభుత్వం సంబంధాలు మెరుగుగా లేకపోవడంవల్ల చైనాలోని విదేశీ కంపెనీలు ఇబ్బందులకు గురి అవుతు న్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరుగనున్న చర్చలు ఒకవైపు ఆశలను చిగురింపజేస్తున్నా, మరో వైపు ఆ చర్చలపై ఎక్కువ ఆశలు పెట్టుకోనవసరం లేదని నిపుణు లు స్పష్టం చేస్తున్నారు.

ఇరుదేశాల మధ్య దౌత్య సంబం ధాలు మెరుగు పడితేనే ఆర్థిక అంశాలపై ఇరుదేశాల నాయకులు దృష్టి పెట్టే అవకాశం ఉందనీ, దౌత్య సంబం ధాలు మెరుగు పడే అవకాశాలు కనిపించడం లేదని వారు స్పష్టంచేస్తున్నారు. చైనా నుంచి



అమెరికన్ కంపెనీ ల పెట్టుబడుల ఉపసంహరణకు కేవలం దౌత్య సంబం ధాలు సవ్యంగా లేకపోవడమే కారణం కాదనీ, అది కూడా ఒక కారణం కావచ్చునీ, అదే ప్రధాన కారణం కాదని నిపుణులు పేర్కొంటున్నారు. తమ పెట్టుబడులకు ఆశించిన ప్రతిఫలం దక్కడంతో కొన్ని కంపెనీలు వెనక్కి వెళ్ళిపోతున్నాయని వారు అన్నారు.అయితే, ఉక్రెయిన్ యుద్ధంలో చైనా రష్యాకు బహిరంగంగా మద్దతు ఇవ్వ డంవల్ల సంబంధాలు చాలా వరకూ దెబ్బతి న్నాయనీ, అలాగే, ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరుగు తున్న యుద్ధం ప్రభావంవల్ల చాలా కంపెనీలు స్వదేశా లకు వెళ్ళిపోవాలన్న ఆలోచనలో పడ్డాయని చెబుతు న్నారు. కెనడాకి చెందిన ఫిరాన్ టెక్నాలజీస్ గ్రూపు గడిచిన దశాబ్దంలో 7.2 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు ఆ కంపెనీ వెనక్కి వెళ్ళిపోవాలను కుంటోంది.అయితే, పూర్తిగా ఖాళీ చేసి వెళ్ళిపోవడం లేదనీ, కొన్ని పెట్టుబడులు చైనాలోనే కొనసాగుతాయని ఆ కంపెనీ పేర్కొంటోంది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అనుసరిస్తున్న విధానాలు నచ్చక కొన్ని కంపెనీలు మొత్తంగా పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నా యి.

స్విస్‌కి చెందిన పారిశ్రామిక యంత్రాల తయారీ సంస్థ ఓర్లీంకన్ గత ఏడాది 277 మిలియన్ డాలర్ల పెట్టు బడులను ఉపసంహరించు కుంది. వడ్డీ రేట్లు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. చైనా విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు జరగాల్సిన అవసరం ఉందని ఆ సంస్థ ప్రతినిధి అన్నా రు. ఇతర దేశాల వాణిజ్య వ్యవహారాల్లో జోక్యం చేసుకో వడం చైనాలో విదేశీ పెట్టుబడులపై ప్రభావం చూపుతోం ది. చైనా ఆర్థికవ్యవస్థపై విదేశీ కంపెనీల పెట్టుబడుల ఉపసంహరణ ప్రభావం హెచ్చుగా ఉంటోంది. ముఖ్యం గా, గడిచిన సెప్టెంబర్‌తో అంతమైన త్రైమాసికంలో 11.8 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనక్కి వెళ్ళిపోయా యి. ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు వెనక్కి వెళ్ళడం 1998 తర్వాత ఇదే ప్రథమమని అంటున్నారు. జిన్‌పింగ్ అనుసరిస్తున్న విధానాలే ఇందుకు కారణమన్న విమర్శ లు వస్తున్నాయి. జిన్‌పింగ్ విధానాలను విమర్శించిన రక్షణ మంత్రి సెర్గీ షోయిగో బర్తరఫ్ అయ్యారు. ఇంకా మరి కొంతమందిలో అసంతృప్తి ఉన్నా, పదవి పోతుం దేమోనన్న భయంతో వెనకాడుతున్నారు. జిన్‌పింగ్ నియంతృత్వ ధోరణులను అనుసరిస్తున్నారన్న అభిప్రా యాన్ని పలువురు ప్రైవేటు సంభాషణల్లో వ్యక్తం చేస్తు న్నారు.

హాంకాంగ్, తైవాన్‌ల విషయంలో జిన్‌పింగ్ అనుసరిస్తున్న విధానం చాలామందికి నచ్చడం లేదు. వాటివల్ల చైనా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతోందనీ, వాటి పై దూకుడు పెంచడం సరైన విధానం కాదని చాలా మం ది అభిప్రాయపడుతున్నారు. మహామార్గం పేరిట చైనా పొరుగుదేశాల భౌగోళిక ప్రాంతాల్లో చొచ్చుకుని వెళ్ళ డం, శాశ్వత నిర్మాణాల కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం వంటి చర్యల ప్రభావం కూడా ఆర్థిక పరిస్థితిపై కనిపిస్తోందని పలువురు పేర్కొంటున్నారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి చర్యలు తీసుకోవడానికి బదులు పొరుగు దేశాలతో, అస్మదీయ దేశాలతో ఘర్షణ లకు పాల్పడటం జిన్‌పింగ్ అనుసరిస్తున్న తొందరపాటు విధానాలని పలువురు పేర్కొంటున్నారు.